




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
మార్చి 25,2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## ఆ వెయ్యి కోట్లు ఎక్కడ్నించి తెచ్చావు?

- ఆదిలాబాద్ జైలులో బాల్క సుమన్ ను పరామర్శించిన కేటీఆర్
- గాంధీ కుటుంబానికి వేల కోట్లు పంపుతున్నారని రేవంత్ సర్కార్‌పై ఆరోపణ
- ఆ వెయ్యి కోట్లు నీ అయ్యా సొమ్మా అని ముఖ్యమంత్రిని ప్రశ్నించిన వైనం
- రైతు బంధు, రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శ
- పాలనను వదిలేసి దోపిడీకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని ధ్వజం
- సీఎం అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని నిలదీత





## దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం...

- ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ శాఖ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం
- ధృవీకరణ పత్రాలున్న దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి గ్రీన్ సిగ్నల్
- విశాఖలో రూ. 2,387 కోట్లతో సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం
- రాష్ట్రవ్యాప్తంగా పలు పర్యాటక, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు పచ్చజెండా
- కల్తీ పాలు, డయేరియా ఘటనలపై సీఎం సీరియస్.. కఠిన చర్యలకు ఆదేశం
- రూ.456 కోట్లతో వెలిగొండ ఫీడర్ కెనాల్ పనులకు శంకుస్థాపన
- గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టు పనుల ప్రారంభం
- మార్కాపురం పట్టణంలో ప్రజావేదిక సభలో పాల్గొననున్న సీఎం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైన్స్, టెక్నాలజీ, ఆవిష్కరణల రంగాలను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో 'సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్' పేరిట కొత్త శాఖను ఏర్పాటు చేసే ప్రతిపాదనకు ఆమోదముద్ర వేశారు. రాష్ట్రంలో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పాలనా సౌలభ్యం పెంచి, అభివృద్ధిని వేగవంతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

మిగతా 2లో



10లో

## మావోయిజం ఎప్పటికీ ముగియదు

- ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందుతూనే ఉంటుంది
- సాయుధ పోరాటం ముగిసిందని కూడా చెప్పలేం..
- లొంగుబాటు అనంతరం మీడియాతో దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి
- మా సిద్ధాంతాల స్ఫూర్తితో త్వరలో రాజకీయాల్లోకి వస్తాం
- చట్టబద్ధంగా సమస్యలపై పోరు కొనసాగిస్తాం



2లో

## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ కాలేజీలు..

- ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఖాళీలను యుద్ధప్రాతిపదికన భర్తీ చేస్తామన్న మంత్రి
- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ కాలేజీలను తీర్చిదిద్దుతామని హామీ
- శాసనమండలిలో సభ్యుడి ప్రశ్నకు సమాధానమిస్తూ కీలక ప్రకటన
- గత ప్రభుత్వ హయాంలో విద్యాశాఖ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని విమర్శ



## మేం తట్టి లేపితేనే రివ్యూలా?..
## ంవంత్ సర్కార్‌పై హరీశ రావు నిప్పులు


2లో

- బీఆర్ఎస్ హయాంలో దేవాదుల పనులు 90 శాతం పూర్తయ్యాయన్న హరీశ్
- రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం రేవంత్ ఫ్యూచర్ సిటీ కలలు కంటున్నారని వ్యాఖ్య
- ప్రభుత్వంపై రాజీ లేని పోరాటం చేస్తామని హెచ్చరిక

## రష్యా Su–57 ఫైటర్ జెట్ కొనుగోలుకు భారత్ ఆసక్తి..

రష్యన్ ాబ-57 యుద్ధ విమానాల కొనుగోలుకు భారత్ ఆసక్తి..

భవిష్యత్ ఘర్షణల్లో 5వ తరం యుద్ధ విమానాలు కీలకం..



## కొత్త ఆరోగ్య, ప్రమాద బీమా పథకాలకు కేబినెట్ ఆమోదం

60 ఏళ్లలోపు ఉద్యోగి సహజ మరణానికి రూ.10 లక్షల అదనపు సాయం

క్యాష్‌లెస్ వైద్యం కోసం డిజిటల్ హెల్త్ కార్డుల జారీ

జీతంలో 1.5 శాతం కంట్రిబ్యూషన్‌తో కొత్త హెల్త్ స్కీమ్ అమలు

## గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని నేనెప్పుడూ చెప్పలేదు

- తిరుమల లడ్డూ నెయ్యి కల్తీకి గత టీటీడీ పాలకమండలే పూర్తి బాధ్యత వహించాలన్న పవన్
- నెయ్యిలో పాలు లేవని, రసాయనాలతో తయారు చేశారని సిట్ నివేదిక తేల్చిందని వెల్లడి
- తమకు నచ్చిన సంస్థకు కాంట్రాక్ట్ ఇచ్చేందుకు టెండర్ నిబంధనలు మార్చారని ఆరోపణ
- హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు అందరూ ఏకతాటిపై ఖండించాలని పిలుపు



2లో

# కృష్ణ గోపాల్ సేవా సంస్థ సామాజిక బాధ్యతగా ఎండలో తిరిగే వారికి ఉచిత మజ్జిగ పంపిణీ

**వేసవిలో మజ్జిగ పంపిణీ ఉత్తమమైన సామాజిక సేవ- కపిల్ కుమార్ అగర్వాల్**





వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి

కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో వేసవిలో ఎండ వేడి నుండి ఉపశమనం పొందడానికి డీహైడ్రేషన్ నివారించడానికి మజ్జిగ పంపిణీ చేస్తున్న సంస్థ కృష్ణ గోపాల్ సేవా సమితి, సంస్థ అధ్యక్షులు ఈ సందర్భంగా మాట్లాడుతూ మజ్జిగ పంపిణీ ఉత్తమమైన సామాజిక సేవ అని అన్నారు మజ్జిగ శరీరాన్ని చల్లబరుస్తుంది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది మరియు రోగనిరోధక శక్తిని పెంచుతుంది ఇది ఎలక్ట్రోలైట్లను సమతుల్యం చేస్తుందని తద్వారా అలసట తగ్గుతుంది వేసవిలో ప్రజలకు మజ్జిగ ఎంతో అవసరం అని మేము ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ ,కార్యదర్శి సచిన్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి మనోజ్ గుప్తా మరియు ఇతర సభ్యులు సిద్ధార్థ్ పాల్చం పాకా, సతీష్ యాదవ్, సునీల్ దరాడే తదితరులు పాల్గొన్నారు. మా మిత్రులు నౌకాడ్ మురళీకృష్ణ, కె. నాగ్నాథ్, కె. లోకేష్ మరియు సి. నరోత్తమ్ కుమార్ కూడా మాతో కలిసి సహాయపడ్డారు.

# హయత్ నగర్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా ఎన్నికైన రామ్మోహన్ కు చిరు సన్మానం.!



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రామ్మోహన్ సాగర్ ను మర్యాదపూర్వకంగా కలిసి, హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా వారిని శాలువాతో చిరు సన్మానం చేసి అభినందనలు తెలిపిన వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక సీనియర్ జర్నలిస్టు గొల్లూరి గణేష్ సాగర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మిత్రులు రామ్మోహన్ సాగర్ న్యాయవాద వృత్తిలో నిరుపేదలకు సేవలందిస్తూ, సగరులకు న్యాయ సేవలు అందిస్తూ, మరింత ఉన్నత పదవులు చేపట్టాలని తెలిపారు

# జాతీయ సదస్సులో ప్రతిభను కనబరిచిన సంస్థాన్ నారాయణపురం గ్రామవాసి డాక్టర్ శికిలమెట్ల భాను కిరణ్

**కళాశాలకు కీర్తి తెచ్చిన భాను కిరణ్ కు, యాజమాన్యం ప్రశంసలు**

**భాను కిరణ్ విజయంతో గర్వపడుతున్న తల్లిదండ్రులు శికిలమెట్ల వెంకటేశ్వర్లు -విజయ**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన డాక్టర్ శికిలమెట్ల బాను కిరణ్ జాతీయ సదస్సులో ప్రతిభ కనబర్చారు. ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాలలో కమ్యూనిటీ మెడిసిన్ పీజీ విద్యార్థిగా ఉన్న ఆమె, ఇటీవల ఆం.ప్ర కాటూరి మెడికల్ కళాశాలలో జరిగిన జాతీయ సదస్సులో పోస్టర్ ప్రెజెంటేషన్ లో రెండో స్థానం సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆలపాటి ఏడుకొండలరావు, విభాగ వైద్యులు భాను కిరణ్ ను అభినందించారు. జాతీయస్థాయిలో మెరుగైన ప్రతిభ కనబరిచి కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చినందుకు,ఆమె తల్లిదండ్రులను కూడా కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది.

# ఇది తెలుగుదేశం పార్టీ 3.0 వర్షన్

ఇది టీడీపీ 3.0 వర్షన్. పార్టీలో సమూల మార్పులు తీసుకువచ్చి ఇంకా పటిష్టంగా ముందుకు తీసుకువెళ్తామని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీ శాఖల మంత్రి మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో టీడీపీ క్లస్టర్ ఇంఛార్జ్ లకు శిక్షణా తరగతుల్లో భాగంగా 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ యూనివర్సిటీ లాంటిది. ఎంతోమంది గొప్ప నాయకులను తెలుగుదేశం పార్టీ తయారుచేసింది. తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి తెలుగుదేశం యూనివర్సిటీనే, రెండో ముఖ్యమంత్రి కూడా తెలుగుదేశం యూనివర్సిటీనే. తెలుగుదేశం పార్టీ నాయకులను తయారుచేసే కార్ఖానా. గతంలో గండిపేటలో నిరంతరం పార్టీ శిక్షణ తరగతులు జరిగేవి. చాలా మంది ఉపముఖ్యమంత్రులు అయినవారు ఉన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు అయినవారు ఉన్నారు. ఇప్పుడు ఏడాదిలో కనీసం 300 రోజులు పార్టీ శిక్షణ తరగతులు జరగాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

# రాజీనామాకే మొగ్గు.. నేడు కార్యకర్తలతో సమావేశం

జగిత్యాల: తన సమస్యకు కాంగ్రెస్‌లో పరిష్కారం లేదని, అందుకే ఆ పార్టీలో కొనసాగడం సాధ్యం కాదని మాజీమంత్రి జీవన్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో వారం రోజులుగా జీవన్‌రెడ్డి నివాసానికి కాంగ్రెస్ నేతల తాకిడి మొదలైంది. ఎవరు వచ్చినా జీవన్‌రెడ్డి మాత్రం ససేమిరా అంటున్నారు. రెండు రోజుల క్రితం మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ వచ్చి చర్చలు జరిపినా, ఆయన నుంచి పెద్దగా స్పందన రాలేదు. తాజాగా మంగళవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, ఏఐసీసీ సెక్రటరీ వంశీచంద్‌రెడ్డి వచ్చి దాదాపు గంటకుపైగా జీవన్‌రెడ్డితో చర్చించారు. వారు జీవన్‌రెడ్డిని బుజ్జగించే ప్రయత్నాలు చేసినా.. ఆయన మాత్రం గౌరవం లేని చోట ఉండలేనని బహిరంగంగానే చెబుతున్నారు. నాలుగు దశాబ్దాలుగా కొనసాగిన పార్టీని వీడటం బాధగానే ఉన్నా..

# 50 శాతం పెంపు ఏ లెక్కన?

అంతరం ఎంతుందో అదేస్థాయిలో సీట్ల పెంపు జరగాలి. దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో కేంద్రం అన్యాయం, వివక్ష చూపుతోంది. ఈ విషయంపై దక్షిణాది రాష్ట్రాలు పోరాటానికి సిద్ధం కావాలి. ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్ల పెంపుతో దక్షిణాది రాష్ట్రాల అవసరం లేకుండా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుంది. కేంద్ర ప్రభుత్వంలో, జాతీయ రాజకీయాల్లో దక్షిణాది రాష్ట్రాల నేతలకు చోటు లేకుండా పోతుంది. జనాభా ఆధారంగా సీట్ల పెంపు జరిగినా దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుంది. ఈ విషయమై అన్ని పక్షాలతో చర్చ జరిపి సీట్ల పెంపుపై ముందుకెళ్లాలి' అని రేవంత్ రెడ్డి చెప్పారు. మంగళవారం ఓ టీవీ చానల్ నిర్వహించిన కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి పలు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు, పుదుచ్చేరిలో కలిపి 40, ఉత్తరప్రదేశ్‌లో 80 స్థానాలున్నాయి. 4080లో 40 తేడా ఉంది. ఉత్తర్‌ప్రదేశ్‌లో 80 స్థానాలు 120కి పెరుగుతాయి. ప్రతి చోటా 50 శాతం ఇస్తున్నారని అనుకుంటున్నారు. కానీ.. ఏ లెక్కతో ఇస్తున్నారు. మన దగ్గర వ్యత్యాసం పెంచుతున్నారు. యూపీ, తమిళనాడు మధ్య తేడా 40 ఉంది. ముందు ముందు ఇది 60కి పెరుగుతుంది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్తాన్, బిహార్ ఇలా నాలుగైదు రాష్ట్రాల సీట్లు పెరిగిన తర్వాత అక్కడి నుంచే కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయొచ్చు. తెలంగాణ, ఏపీ కలుపుకొని దక్షిణాది రాష్ట్రాల సీట్లు మొత్తం 130 అవుతాయి. 50 శాతం సీట్లు పెరిగితే అవి



195 అవుతాయి. దక్షిణాది, ఉత్తరాది రాష్ట్రాల సీట్లు 50 శాతం పెరిగితే దక్షిణాది సీటు ఒక్కటి కూడా అవసరం లేదు. మొత్తం స్థానాలను 815కు పెంచితే అందులో నుంచి 195 తీసివేస్తే.. మమ్మల్ని అడిగేవారే ఉండరు. ఇప్పుడు కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక సీట్లు అవసరం. భవిష్యత్తులో ఆ అవసరమే ఉండదు.

**మోదీ త్రీడీ పాలనకు వ్యతిరేకంగా పోరాటం**

ప్రధాని మోదీ త్రీడీ పాలసీకి వ్యతిరేకంగా దక్షిణ భారతాన్ని ఏకతాటిపైకి తేవాల్సిన అవసరం ఉంది. డీలిమిటేషన్, డివల్యూషన్, డ్రిస్కిమినేషన్ ఈ త్రీడీ విధానంలో ప్రభుత్వాన్ని మోదీ నడపాలనుకుంటున్నారు. దీనికి వ్యతిరేకంగా మేము పోరాడాలనుకుంటున్నాం. గతంలో దక్షిణాదికి రాజకీయాల్లో ప్రాముఖ్యత ఉండేది. దక్షిణాదికి చెందిన కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, ఏపీ, కర్ణాటకల నుంచి ఒక్క నిర్మలా సీతారామన్ మినహా మంత్రివర్గంలో చోటు లేదు. ప్రధాని, రక్షణ, హోంశాఖ, పరిశ్రమలు, కామర్స్ వంటి టాప్ టెన్ పోర్ట్‌ఫోలియోల్లో మనకు ఏమీ దక్కలేదు. రాజకీయ ప్రాధాన్యంలో దక్షిణాదికి చాలా నష్టం జరుగుతోంది. వెంకయ్య నాయుడుకు రాష్ట్రపతి అయ్యేందుకు అవకాశం ఉన్నవేళ ఆయనను ఇల్లు ఖాళీ చేయించి హైదరాబాద్‌కు పంపించేశారు. దక్షిణాదికి ఢిల్లీలో గుర్తింపేలేదు. మోదీ వచ్చిన తర్వాత రాజకీయ వివక్ష ఎక్కువైంది. కేసీఆర్ రాజ కీయ ప్రత్యర్థి మాత్రమే. వ్యక్తిగత వైరం లేదు, ఆయన ఇష్టాయిష్టాలతో నాకు పనిలేదు. కేసీఆర్ సమస్య ఆయన కొడుకు, కూతురు, అల్లుడే. గృహ నిర్బంధం చేసి ఏదో రకంగా సీఎం కావాలని చూస్తున్నది అల్లుడు, మీరిద్దరు కాదు నేను సీఎం అవుతా అని కవిత చూస్తున్నది.

# మనపైనా యుద్ధ ప్రభావం

సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సమగ్ర వ్యూహాన్ని రూపొందిస్తున్నామని స్పష్టంచేశారు. ఈ మేరకు ప్రధాని మోదీ మంగళవారం రాజ్యసభలో ప్రకటన చేశారు. ఇంధన సంక్షోభాన్ని అవకాశంగా మార్చుకొని లబ్ధి పొందడానికి కొన్ని శక్తులు కాచుకొని ఉంటాయని చెప్పారు. అందుకే నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. ఇంధనం, వంట గ్యాస్ బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు. ఎగుమతి, దిగుమతి కార్యకలాపాల్లో ఎదురయ్యే ఇబ్బందులను అంచనా వేయడానికి, అవసరమైన పరిష్కార మార్గాలు రూపొందించడానికి ఇప్పటికే మంత్రులతో ఒకబృందాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ బృందం క్రమం తప్పకుండా సమావేశమవుతోందని అన్నారు. కోవిడ్19 మహమ్మారి సమయంలో వేర్వేరు రంగాల్లో సవాళ్లను ఎదుర్కోవడానికి నిపుణులు, అధికారులతో కూడిన సాధికార బృందాలను ఏర్పాటు చేసిన తరహాలోనే.. సోమవారం కొత్తగా ఏడు బృందాలను ఏర్పాటు చేశామని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. సప్లై చైన్స్, పెట్రోలియం, డీజిల్, ఎరువులు, సహజ వాయువు, ద్రవ్యోల్బణం వంటి కీలక అంశాలపై తక్షణ, దీర్ఘకాలిక వ్యూహాల ఆధారంగా చర్యలు తీసుకునే బాధ్యతను ఈ బృందాలకు అప్పగించినట్లు చెప్పారు. సమిష్టి కృషి ద్వారా ప్రస్తుత సంక్షోభాన్ని అధిగమించగలమన్న విశ్వాసం పూర్తిగా ఉందని వ్యాఖ్యానించారు. దక్షిణాసియా యుద్ధం వల్ల మన దేశంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడడానికి, యుద్ధ ప్రభావాన్ని తగ్గించడానికి అవసరమైన వ్యూహాలపై సాధికార బృందాలు కసరత్తు చేస్తాయన్నారు. పశ్చిమాసియా సంక్షోభం ఒక ప్రత్యేకమైన స్వభావం కలదని, దానికి తగినట్టుగానే విభిన్నమైన రీతిలో పరిష్కారాలను రూపొందిస్తున్నామని వివరించారు. ప్రతి సవాలును మనం ఓర్పు, సంయమనం, ప్రశాంతమైన మనసుతో ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. పరిస్థితులు నిరంతరం మారుతున్నాయని, అందుకే ఎలాంటి సవాలుకైనా సిద్ధంగా ఉండాలని ప్రజలను కోరారు. పశ్చిమాసియా ప్రతికూల పరిణామాల ప్రభావం ఎక్కువ కాలం కొనసాగే పరిస్థితి కనిపిస్తోందని అన్నారు.

## 50% నియోజకవర్గాల పెంపుపై హర్షం

(మొదటి పేజీ తరువాయి)

డీలిమిటేషన్ అంశంపై స్పందించారు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. డిలిమిటేషన్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్ ప్రక్రియలో ప్రజా ప్రయోజనమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలనిడ పునర్విభజనలో వాస్తవిక దృక్పథం అవసరమని పవన్ స్పష్టం చేశారు. 2009లో జరిగిన పునర్విభజన అనుభవాలను గుర్తు చేసుకోవాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా, సహేతుకంగా ఈ ప్రక్రియజరగాలన్నారు.ప్రజాప్రతినిధులు అన్ని వర్గాలకు చేరువగా ఉండాలనిడ నియోజకవర్గాల్లో దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. కేంద్రం తీసుకున్న నిర్ణయంతో రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు గణనీయంగా పెరుగుతాయనిడ ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలను 50 శాతం పెంచడం హర్షణీయమని పేర్కొన్నారు. 88 అసెంబ్లీ, 12 వరకు పార్లమెంట్ సీట్లు పెరిగిడ దాదాపు 100 మందికి కొత్త అవకాశాలు లభిస్తాయని తెలిపారు.ఈ ప్రక్రియ ఎక్కడా దుర్వినియోగం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని స్పష్టం చేసిన పవన్‌డ డీలిమిటేషన్‌పై పార్టీ ఎలా ముందుకు వెళ్లాలి, ఎలాంటి కార్యాచరణ ఉండాలన్నదానిపై సూచనలు చేసేందుకు ఎమ్మెల్యేలతో కమిటీ ఏర్పాటు చేయాలని పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌కు సూచించారు.కమిటీ నివేదిక ఆధారంగా జనసేన డీలిమిటేషన్‌పై తన కార్యాచరణను ఖరారు చేసుకోనున్నట్లు తెలిపారు.

## ప్రజల పక్షాన నిలబడేదే ప్రజాస్వామ్యం..

తెలంగాణ శాసనసభలో బడ్జెట్ క్లారిఫికేషన్ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రజలను, ఉద్యోగులను నిర్బంధించిన వారు.. ఇప్పుడు ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వినే ఓపిక లేక సభ నుంచి వెళ్ళిపోవడం వారి అహంకారానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. “గత పదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్న నాకు జరిగిన అవమానాలు రికార్డుల్లో స్పష్టంగా ఉన్నాయి. ప్రజల సమస్యల కోసం మైక్ అడిగితే ఇవ్వని వారు, నేడు మేము ప్రతి అంశానికి సమాధానం ఇస్తామన్నా వినకుండా పారిపోతున్నారు” అని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, తమ ఆలోచనలన్నీ ప్రజల అవసరాల చుట్టూనే తిరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకుందని భట్టి తెలిపారు. ఏదైనా కారణంతో ప్రభుత్వ ఉద్యోగి మరణిస్తే ఆ కుటుంబం వీధిన పడకూడదన్న ఉద్దేశంతో రూ. 1.20 కోట్ల ప్రమాద భీమా కల్పించామని, దీనివల్ల 7.50 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని వివరించారు. గతంలో ఉద్యోగులను హౌస్ అరెస్టులు చేసి, భయం భయంగా బతికించిన బీఆర్ఎస్ నేతలకు ఈ సంక్షేమం ఇష్టం లేకే సభను వీడారని విమర్శించారు.



## వడ్డే లింగాపూర్ పీహెచ్‌సీలో టీబీపై అవగాహన కార్యక్రమం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 24

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వడ్డే లింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ ముక్త్ అభియాన్‌లో భాగంగా మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కస్తూరి సతీష్ మాట్లాడుతూ, టీబీ వ్యాధిగ్రస్తులు కేవలం మందులు మాత్రమే కాకుండా పౌష్టికాహారం కూడా తీసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. పేదరికం కారణంగా చాలామంది సరైన ఆహారం తీసుకోలేకపోవడం వల్ల వ్యాధి తీవ్రత పెరుగుతోందని పేర్కొన్నారు. టీబీ నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిస్తూ, కార్యక్రమంలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్ , హెల్త్ అసిస్టెంట్ భూమయ్య, ఫార్మసిస్టు దీపిక, ల్యాబ్ టెక్నీషియన్ రాజమణి, స్టాఫ్ నర్స్ సుమలత, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


## కృష్ణ గోపాల్ సేవా సమితి

## ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్న ప్రసాద వితరణ


### అనాధ పిల్లల ఆకలి తీర్చడమే మా లక్ష్యం- కపిల్ కుమార్ అగర్వాల్

వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి





కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేద అనాధ పాఠశాల విద్యార్థులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కృష్ణ గోపాల్ సేవాసమితి అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ అనాధ పిల్లల ఆకలి తీర్చడమే మా లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు మా సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్, కార్యదర్శి సచిన్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి మనోజ్ గుప్తా మరియు ఇతర సభ్యులు సిద్ధార్థ్ పాల్చం పాకా, సతీష్ యాదవ్, సునీల్ దరాడే తదితరులు పాల్గొన్నారు. మా మిత్రులు నౌకాడ్ మురళీకృష్ణ, కె. నాగ్నాథ్, కె. లోకేష్ మరియు సి. నరోత్తమ్ కుమార్ కూడా మాతో కలిసి సహాయపడ్డారు.



## వీర హనుమాన్ విజయ యాత్ర విజయవంతం చేయాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 24

జగిత్యాల లో పట్టణం లో మార్చి 28 న జరిగే వీర హనుమాన్ విజయ యాత్ర (మంచినీళ్ల బావి నుండి జంబి హనుమాన్ వరకు) కు హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కిష్టంపేట దీక్ష స్వాములు ఎడ్ల అంగడి రామాలయం వద్ద కొరినారు. ఈ సందర్బంగా గురుస్వామి జాన గోపి మాట్లాడుతూ హిందువులు ఐక్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందు బంధువులకు ముఖ్యంగా యువకులు ముందుండాలని కొరినారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఆరవ లక్ష్మీ పాల్గొని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో స్వాములు శరత్, వెంకటేష్, విజయ్, నాగరాజు, అభి, కుమార్, తదితర స్వాములు పాల్గొన్నారు.

## ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని

## ఆమోదించడం హర్షణీయం- రామ్మోహన్ సాగర్

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము న్యాయవాదులకు రక్షణ చట్టాలను ఏర్పాటు చేస్తామని చట్టాన్ని ఆమోదించడం హర్షనీయమని హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రామ్మోహన్ సాగర్ తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా న్యాయవాదుల కోసం రక్షణ చట్టాలు ఏర్పాటు చేయాలని అనేకమైనటువంటి ఉద్యమాలు నిర్వహించడం జరిగింది అందుకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదులకు రక్షణ చట్టాలను ఏర్పాటు చేస్తూ చట్టాన్ని ఆమోదించడం చాలా గర్వకారణం చట్టాన్ని ప్రాణాలు అర్పించిన న్యాయవాదులకు అంకితం చేయాలని తెలియజేస్తున్నామన్నారు

### అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం హర్షనీయం.

### - టీ.పీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి భోజరాజు ప్రశాంత్



కల్వకుర్తి మార్చి 24 వార్త మిర్రర్ ప్రతినిధి:- తెలంగాణలోని న్యాయవాదుల చిరకాల వాంఛ అయిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లుకు రాష్ట్ర క్యాబినెట్ సోమవారం ఆమోదం తెలపడం హర్షణీయమనీ టీ.పీసీసీ లీగల్ సేల్ రాష్ట్ర అధికార ప్రతినిధి భోజరాజు ప్రశాంత్ అన్నారు . కల్వకుర్తిలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, హత్యలను కట్టడి చేయడంతో పాటు వారికి రక్షణ భద్రత కల్పించేందుకు ఈ బిల్లును రూపొందించారని అన్నారు. అదేవిధంగా గతంలో జరిగిన అడ్వకేట్ల హత్యల,దాడుల నేపథ్యంలో న్యాయవాదులకు తగిన భద్రత కల్పించాలని నిన్న జరిగిన మంత్రివర్గ సమావేశంలో చారిత్రకమైన నిర్ణయం తీసుకున్నారని అన్నారు, ఈ బిల్లును ఆమోదింప చేయాలని లక్ష్యంతో టీ.పీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి పలుమార్లు వినతులు ఇవ్వడం జరిగిందన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా న్యాయవాదులు, అలంపూర్ బార్ అసోసియేషన్ నుండి సెక్రటేరియట్ కార్యాలయం వరకు చేసిన న్యాయవాదుల పాదయాత్ర ,అదేవిధంగా న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలను పరిగణలోకి తీసుకొని తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ ఈ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. న్యాయవాదుల భద్రత గౌరవాన్ని కాపాడే దిశగా ఈ చట్టం మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు .ఈ బిల్లుకు ఆమోదం తెలపడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,క్యాబినెట్ మంత్రులకు టి.పిసిసి లీగల్ సేల్ రాష్ట్ర కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటిశీటికి శ్రీ సితారాముల కల్యాణ ఆహ్వాన పత్రికల పంపిణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 24 జగిత్యాల జిల్లా రాయికల్ మండలము మైతాపూర్ లో మార్చి 27వ తేదీ శుక్రవారం రోజున శ్రీ సితారాముల కల్యాణ ఆహ్వానం పత్రికలు గ్రామంలో ని ప్రతీ ఇంటిశీటికి వెళ్లి ఆహ్వానించిన హిందూ సమ్మేళన సమితి, హనుమాన్ దీక్ష స్వాములు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం రెండు వేల భక్తులతో గ్రామంలో ని ఉత్తరవాడ రెడ్డి పంక్షన్ హాల్ యందు కళ్యాణం జరుపుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం మొదటగా హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక మహోత్సవ కార్యక్రమంలో బాగశీగ సామూహిక భజన, సమూహిక హనుమాన్ చాలిషా పారాయణము, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని, అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని, కార్యక్రమాల అనంతరం అందరికీ అన్న ప్రసాదము ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కల్యాణనికి అందరూ పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఇంటి ఇంటికి చెప్పుకుంటూ గ్రామము లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో క్యాసునూరి మఠము జగదీష్, జగదీశువర్ సమితి అధ్యక్షుడు బుస గంగా మల్లయ్య, కార్యక్రమ నిర్వహణకుడు దొంగ జితెందర్, క్యాషియర్ బెతి రాజు నాగిరెడ్డి, సంతోష్,



అనుమల్ల సత్యనారాయణ, దొంగ లింగారెడ్డి, పురాణం భవానీ రాములు, రామన్న సద్ది, మహిపాల్, కాలగిరి మధుకర్, దేశావెని శ్రీనివాస్, శివ నీతి గంగారెడ్డి, అమరేందర్, నేరెల విజయ్ గౌడ్, కొల కృష్ణ రెడ్డి, బొమ్మన బాబు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# తండా అభివృద్ధే లక్ష్యం

కల్వకుర్తి, మార్చి 24 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండల పరిధిలోని ఊర్కొండపేట గ్రామ పంచాయతీకి చెందిన ఠాగూర్ తండాలో అభివృద్ధి కార్యక్రమాలు వేగం పుంజుకున్నాయి. మంగళవారం ఎంపీ నిధులతో మంజూరైన సి.సి. రోడ్డు నిర్మాణ పనులను స్థానిక ప్రజాప్రతినిధులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తండాలో దీర్ఘకాలంగా ఉన్న అంతర్గత రహదారి సమస్యకు ఈ పనుల ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రజల రాకపోకలకు సౌలభ్యం కలిగేలా నాణ్యతా ప్రమాణాలతో పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాలతో పాటు అనుబంధ తండాల అభివృద్ధికి తమ వంతు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.తమ తండాకు సి.సి. రోడ్డు మంజూరు కావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అబ్దుల్ రషీద్, ఉప సర్పంచ్ రేపాని శ్రీనివాసులు, వార్డు సభ్యులు రామాంజనేయులు, తరుణ్, తండా పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు



## ఘనంగా ఎంపీ రఘునందన్ రావు జన్మదిన వేడుకలు.

గచ్చిబౌలి వార్త మిర్రర్ : బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం హైదరాబాద్ గచ్చిబౌలి లోని తన నివాసంలో మిత్రులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఎంపీ మాధవనేని రఘునందన్ రావుకు జన్మదిన శుభాకాంశాలు తెలిపి ఎంతో ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా బిజెపి మహిళా మోర్చా మరియు దిశ కమిటీ సభ్యులు కే.సుజాత మాట్లాడుతూ.. మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ప్రజా సంక్షేమ పథకాలు ప్రభుత్వం నుండి అందరికీ అందేల కృషి చేస్తూ, అందరికీ అండగా నిలుస్తూ మరియు ప్రజా శ్రేయస్సు కోసం అనునిత్యం తపన పడే ఒక మంచి నాయకుడని కొనియాడారు.ఆయన అమూల్యమైన సేవలు వర్ణనాతీతం ఇలాంటి గొప్పా మనసున్న నాయకులు మన ఆత్మ బంధువుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నాను అన్నారు. అనంతరం పటాన్ చేరు 113వ డివిజన్ గౌతం నగర్ భూత్ అధ్యక్షులు చిట్ల కుందన్ ముదిరాజ్, పెన్సిల్ ఆర్టిస్ట్ చిట్ల కార్తీక్ ముదిరాజ్, శిరీష, వెంకట్ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి కుటుంబానికి ఆర్థిక సాయం

కల్వకుర్తి, మార్చి 24 వార్త మిర్రర్ ప్రతినిధి:- వెల్దండ మండలం చేర్యాక్ గ్రామానికి చెందిన గొల్ల రమేష్ నిన్న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని కలిగించింది. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఉదయం మృతుడి ఇంటికి చేరుకుని రమేష్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు.

అలాగే రమేష్ పిల్లల విద్యకు తాను సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేర్యాక్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు, రాఘయిపల్లి సర్పంచ్ వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ భీమయ్య, ఉప సర్పంచులు నరసింహా, కొండలు, మాజీ ఉప సర్పంచ్ నరసింహా, నాయకులు మైసయ్య, నాయక్ శ్రీను, లాలయ్య, కొండల్, రమేష్, అలీల్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, జంగయ్య, జంగ్లీ ఆనంద్, బాలకృష్ణ, సతీష్, కుమార్, శివ, గణేష్, భారత్, చింటు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని

## ఆమోదించడం హర్షణీయం- - బాల్యం వెంకట చలపతి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిచౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదా రక్షణ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరుపున అసెంబ్లీ లో ఆమోదం తెలిపినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి చౌటుప్పల్ బార్ అసోసియేషన్ తరుపున జరిగిన కార్యవర్గం సమావేశం లో కృతజ్ఞతలు తెలియచేస్తూ మిఠాయిలను పంపిణి చేస్తూ హర్షం వ్యక్తం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకటా చలపతి మాట్లాడుతూ న్యాయవాదులకు రక్షణ కవచం లాగ ఉంటుందని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, అలామోని శ్రీనివాస్, ఉడుగు శ్రీనివాస్, పిట్టల బిక్షమయ్యా, తడక మోహన్, జెల్ల రమేష్, తాడూరి పరమేష్, రిక్కల సుధాకర్ రెడ్డి, కాయ్యుమ్, శ్రీకాంత్, శ్రీశైలం, విజయ్, భరత్,నాగరాజు, నర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు




## ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవంవాసవి క్లబ్ సేవలు

చందంపేట మార్చి 24 వార్త మిర్రర్::::::

ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం

సందర్భముగా చందంపేట ప్రైమరీ హెల్త్ సెంటర్లో జరిగిన కార్యక్రమములో వాసవి వనిత గ్రేటర్ ఆధ్వర్యంలో రోగులకు డాక్టర్లకి, మెడికల్ సిబ్బందికి, నీరు, బిస్కెట్లు, తేనీరును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వాసవి క్లబ్ వనిత గ్రేటర్ అధ్యక్షురాలు పందిరి జ్యోతి మాట్లాడుతూ పూర్వం లాగా క్షయ వ్యాధి ఇప్పుడు ప్రమాదకరం కాదని సులభముగా తగ్గించుకొనవచ్చునని , ఈ సందర్భంగా క్లబ్ తరఫునుండి 10 టిబి మెడికల్ కిడ్స్ అందజేయనున్నామని తెలియజేసినారు. మెడికల్ క్యాంపుకు వచ్చిన . ఈ కార్యక్రమములో డి ఎం హెచ్ ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ డిప్యూటీ డిఎంఎస్ఓ డాక్టర్ రాహుల్ జిల్లా టీవీ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి చందంపేట మెడికల్ అధికారి డాక్టర్ రవి చందంపేట సర్పంచ్ ఎండి సాదిక్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ గోవిందు కొండయ్య, బెలిదే మాధవి, కార్యదర్శి బెజవాడ మల్లీశ్వరి, కోశాధికారి ఆలంపల్లి శిరీష, కుంచకూరి సంధ్యారాణి, మెడికల్ సిబ్బంది, వాసవి వనిత సభ్యురాళ్లు, పాల్గొన్నారు.



# దళిత మాదిగ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన డాక్టర్ శివ కుమార్ రెడ్డి పై ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి

**దళిత సంఘాలు, మహిళా సంఘాల డిమాండ్**

**దళిత మహిళకు న్యాయం చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించిన దళిత సంఘాలు**

ఎల్బీనగర్ 24 మార్చి వనస్థలిపురం గురుద్వార్ రోడ్డులో గల స్మైల్ డెంటల్ క్లినిక్ లో వైద్యం కోసం వెళ్లిన దళిత మాదిగ మహిళపై డాక్టర్ శివకుమార్ రెడ్డి అసభ్యకరంగా ప్రవర్తించినాడని సదరు మహిళ వనస్థలిపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయినప్పటికీ పోలీసులు ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయక పోవడంతో పాటు రాజకీయ ఒత్తిడిల కారణంగా అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని దళిత సంఘాలు ఆరోపించాయి. ఈ సందర్భంగా బాధితురాలి తో కలిసి దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ పోలీసులు సాధారణ కేసు మాత్రమే నమోదు చేసి నిందితుడిని కాపాడేందుకు అన్ని విధాల సహకరిస్తున్నారని తెలిపారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నియోజకవర్గమైన పోచంపల్లి ప్రాంతానికి చెందిన డాక్టర్ శివ కుమార్ రెడ్డి అధికార పార్టీ ఎమ్మెల్యే తనకు బంధువు అని చెప్పుకుంటూ పోలీసులపై ఒత్తిడి తెస్తూ కేసును నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. వెంటనే డాక్టర్ శివకుమార్ రెడ్డి పై ఎస్సీ, ఎస్టీ అత్యాచార యత్నం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. దళిత మహిళకు తగిన న్యాయం జరగకుండా రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి, మల్కాజిగిరి కమిషనర్ అవినాష్ మహంతి, ఎస్సీ, ఎస్టీ



జాతీయ, రాష్ట్ర కమిషన్ ను కలిసి ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో బాధితురాలు తో పాటు దళిత సంఘాల నాయకులు సంగపాక జోసఫ్, జీడి నరసింహ, పిట్టగడల రాణి, పార్వతమ్మ, మాదిగ దండోరా నాయకులు చేవూరి రాజు, అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి శ్రీనివాసులు, మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి, మహిళా సంఘాల నాయకులు టీ. అన్నపూర్ణాదేవి, డి. అనూష, బి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# చందంపేటలో ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం





చందంపేట మార్చి 24 వార్త మిర్రర్:క్షయ వ్యాధిపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అప్పుడే ఆ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ అన్నారు. చందంపేట మండల కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ క్షయ వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని వారన్నారు. టీబిని నిర్మూలించేందుకు వ్యాధి నివారణ నిర్ధారణ చికిత్సలలో మార్పులు తీసుకొచ్చేందుకు గత కొన్నేళ్లుగా వినుత విధానాలను ప్రభుత్వం అవలంబిస్తుందన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఎండి సాదిక్ మాట్లాడుతూ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవడం గొప్ప విషయం అని వారన్నారు. అంతేకాకుండా వ్యాధిని తొలి దశలోనే గుర్తించి పూర్తిస్థాయిలో మందులు వాడితే క్షయ వ్యాధి మహమ్మారిని అరికట్టవచ్చునని ఈ వ్యాధి పట్ల ప్రజలు మరింత అవగాహన కలిగి ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రాహుల్ జిల్లా టీబి అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి డాక్టర్ కృష్ణకుమారి డాక్టర్ నగేష్ డి సి హెచ్ ఎస్ డాక్టర్ మాత్రు నాయక్ పల్మానోలోజిస్ట్ డాక్టర్ రవి ప్రసాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్టాఫ్ నర్సులు ఏఎన్ఎంలు ఆసుపత్రి సిబ్బంది గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సాయి సుధీర్ కళాశాలలో ట్రై ఇంపాక్ట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ క్లబ్






కాప్రా, వార్త మిర్రర్, మార్చ్ 23: విద్యార్థుల్లో నెలకొన్న సృజనాత్మకతను వెలుగు తీసి వారి వారి ప్రావీణ్యాన్ని ఆయా రంగాల్లో రాణిస్తే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య వి. బాలకృష్ణారెడ్డి అన్నారు. ఈసీఐఎల్ లోని సాయి సుధీర్ డిగ్రీ, పీజీ కళాశాలలో జరిగిన ట్రై ఇంపాక్ట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ క్లబ్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరిశోదాత్మకారంగంలో రాణించి దేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చెందేలా చేయాలని ఆయన సూచించారు. సాయి సుధీర్ డిగ్రీ పీజీ కళాశాల, రీసెర్చ్ హైట్ ఫౌండేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ట్రై ఇన్ఫాక్ట్ సెంటర్ ఎక్సలెన్సీ క్లబ్ ను కళాశాల చైర్మన్ ఆర్. ఉషారాణి, రీసెర్చ్ లైట్ ఫౌండేషన్ డైరెక్టర్ కె. నాగేందర్ పరస్పర ఒప్పంద పత్రం అందుకున్నారు. ట్రై ఇంపాక్ట్ సెంటర్ ఆఫ్ ఎక్సెన్సీ క్లబ్ విద్యార్థులు వైద్యరంగం, వస్త్రాల రీసైక్లింగ్, ప్రజా ఆరోగ్యం, రైతులు వినియోగించే మెరుగైన వ్యవసాయ ఉత్పత్తుల అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. కళాశాల ప్రిన్సిపల్ ఉషారాణి మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నామని, తమ కళాశాలలో విద్యనుభ్యసించిన విద్యార్థులందరూ ఉన్నత స్థాయిలో ఉన్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సిసిఈ జాయింట్ డైరెక్టర్ పీ. బాల భాస్కర్, ఎస్ ఈ డి డైరెక్టర్ సూర్య ప్రకాష్ గౌడ్, ప్రిన్సిపల్ మీరా రాణి,వైస్ ప్రిన్సిపల్ మోహన్ బాబు, ప్రొఫెసర్ ఎల్. పద్మ తదితరులు పాల్గొన్నారు.

# బంగారం మార్కెట్‌లో మహాప్రళయం..

# 50 ఏళ్ల రికార్డులు బద్ధలు.. అసలు కారణాలు ఇవే


అల్మారాలో ఉండాల్సిన బంగారం.. ఇప్పుడు మార్కెట్‌లో పేకమేడలా కూలిపోతోంది. గత 50 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా 1975 నాటి రికార్డులను సైతం బద్దలు కొడుతూ బంగారం ధరలు పాతాళానికి పడిపోయాయి. కేవలం 25 రోజుల్లోనే 20 శాతం పతనం అంటే సామాన్యమైన విషయం కాదు. అసలు పసిడి మార్కెట్‌లో ఈ మహా ప్రళయం ఎందుకు వచ్చింది?పసిడి ప్రేమికులకు ఇది ఊహించని షాక్.. అదే సమయంలో కొనుగోలుదారులకు అద్భుతమైన అవకాశం. మార్చి 2026 నెల బంగారం చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా, మరికొందరికి సువర్ణావకాశంగా నిలిచిపోనుంది. గత ఐదు దశాబ్దాల్లో ఎన్నడూ లేని విధంగా బంగారం ధరలు కుప్పకూలాయి. 1975 తర్వాత అతిపెద్ద చారిత్రక పతనాన్ని పసిడి మార్కెట్ చవిచూస్తోంది. గత 25 రోజుల్లోనే బంగారం ధరలు ఏకంగా 20 శాతం మేర పడిపోయాయి. ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఈ పతనం, మార్చి నెలలో సునామీలా మారి మార్కెట్‌ను ముంచెత్తింది. జనవరి చివరి నాటి ధరలతో పోలిస్తే కేవలం ఒక్క రోజులోనే 10 శాతం వరకు ధరలు పడిపోవడం పెద్ద పెట్టుబడిదారుల నిద్రను దూరం చేసింది. 1978, 1980, 1983 మరియు 2008 ఆర్థిక మాంద్యాల సమయంలో కూడా ఇంత వేగంగా ధరలు తగ్గలేదని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు.1975 నాటి చేదు జ్ఞాపకాలు..ప్రస్తుత పరిస్థితి 1975 నాటి సంక్షోభాన్ని గుర్తుకు తెస్తోంది. అప్పట్లో అమెరికాలో బంగారంపై ఉన్న ఆంక్షలు ఎత్తివేసినప్పుడు ధరలు పెరుగుతాయని అందరూ భావించారు. కానీ సీన్ రివర్స్ అయ్యి, వారంలోనే ధరలు 197 డాలర్ల నుండి 167 డాలర్లకు పడిపోయాయి. సరిగ్గా 50 ఏళ్ల తర్వాత మళ్ళీ అలాంటి అనిశ్చిత వాతావరణమే ఇప్పుడు కనిపిస్తోంది.భారత మార్కెట్‌పై గోల్డ్ ఎఫెక్ట్భారతదేశంలో బంగారం అంటే కేవలం లోహం కాదు, అదొక సెంటిమెంట్. 1975లో 10 గ్రాముల బంగారం ధర కేవలం రూ.20-30 తగ్గితేనే అప్పట్లో అదొక సంచలనం. ఎందుకంటే అప్పుడు సగటు జీతం రూ.300-500 మాత్రమే ఉండేది. కానీ నేడు 20 శాతం పతనం అంటే.. తులం బంగారంపై వేల రూపాయల వ్యత్యాసం కనిపిస్తోంది. పెళ్లిళ్ల సీజన్ ముందు ఈ ధరల తగ్గింపు సామాన్యులకు వరంగా మారగా, భారీ రేట్లకు కొన్న ఆభరణాల



వ్యాపారులకు, ఇన్వెస్టర్లకు మాత్రం శాపంగా మారింది.ఇది కొనడానికి సమయమేనా?అధిక ధరల్లో ఉన్నప్పుడు గోల్డ్ ఈటీఎఫ్‌లు, బిస్కెట్లు కొన్నవారు ఇప్పుడు ఆందోళన చెందుతున్నారు. అయితే, కొత్తగా బంగారం కొనాలనుకునే వారికి గత 50 ఏళ్లలో ఇదే అతిపెద్ద అవకాశం అని చెప్పవచ్చు. ఐతే మార్కెట్ ఇంకా అస్థిరంగానే ఉందని, ఇప్పుడే తొందరపడి మొత్తం పెట్టుబడి పెట్టకుండా వేచి చూసే ధోరణి అవలంబించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం హర్షనీయం

## తెలంగాణ రాష్ట్ర జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ రాపర్తి వెంకటేష్ గౌడ్



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణలోని న్యాయవాదుల చిరకాల వాంఛ అయిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లుకు రాష్ట్ర క్యాబినెట్ సోమవారం ఆమోదం తెలపడం హర్షణీయమనీ తెలంగాణ రాష్ట్ర జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ రాపర్తి వెంకటేష్ గౌడ్ అన్నారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, హత్యలను కట్టడి చేయడంతో పాటు వారికి రక్షణ భద్రత కల్పించేందుకు ఈ బిల్లును రూపొందించారని అన్నారు. అదేవిధంగా గతంలో జరిగిన అడ్వకేట్ల హత్యల,దాడుల నేపథ్యంలో న్యాయవాదులకు తగిన భద్రత కల్పించాలని నిన్న జరిగిన మంత్రివర్గ సమావేశంలో చారిత్రకమైన నిర్ణయం తీసుకున్నారని అన్నారు, ఈ బిల్లును ఆమోదింప చేయాలని లక్ష్యంతో అడ్వకేట్ జనరల్ ఏ సుదర్శన్ రెడ్డి, అడిషనల్ అడ్వకేట్ జనరల్ తెరజినీకాంత్ రెడ్డి,టీ.పీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, వీరితోపాటు న్యాయవాదుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.ఈ బిల్లుకు ఆమోదం తెలపడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,క్యాబినెట్ మంత్రులకు టి.పిసిసి లీగల్ సేల్ రాష్ట్ర కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు రాపర్తి వెంకటేష్ గౌడ్



# రాయికల్ మండల క్లబ్ లో సభ్యత్వం తీసుకోవాలి

## మండల క్లబ్ కార్యదర్శి వాసరి రవి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 24జగిత్యాల జిల్లా రాయికల్ మండల వ్యాప్తంగా ఉత్సాహ వంతులైన యువకులు, విద్యావంతులు నాయకులు మండల క్లబ్ కళ్యాణ మండపం లో సభ్యత్వం తీసుకోవాలని మండల క్లబ్ కార్యదర్శి వాసరి రవి కోరారు. నూతన పాలక వర్గ సమావేశం క్లబ్ ఆవరణలో జరిగింది.క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు, క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.ఇట్టి క్లబ్ లో చేరడానికి ఉత్సాహ వంతులైన వారు సభ్యత్వం తీసుకోవాలని కోరారు.ఇట్టి సభ్యత్వం ఏప్రిల్ 30లోగ చేసుకోవాలని కోరారు. ఈ సమావేశం లో క్లబ్ సంయుక్త కార్యదర్శి చెరుకు మహేశ్వర్ శర్మ కోశాధికారి చౌడారం లక్ష్మీనారాయణ సాంస్కృతిక కార్యదర్శి కొత్తపల్లి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు సింగని రమేష్,బొంగోని భూమా గౌడ్, బాపురపు నరసయ్య,నీరటి శ్రీనివాస్,కొత్తపెల్లి గోపాల్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం లో వ్యక్తి మృతి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 24జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి శివారు లో మంగళవారం రాత్రి సుమారు 8 గంటల ప్రాంతం లో కారు బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందడం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు రాయికల్ మండలశీ సింగరావు పేట గ్రామానికి చెందిన గాడి పెల్లి లక్ష్మణ్ బైక్ పై వెళ్తుండగా మోరపల్లి శివారులో బైక్ కారు ఢీకొనడం జరిగింది. ప్రమాదం జరిగిన స్థలం లోనే లక్ష్మన్ తీవ్ర గాయలతో మరణించడం జరిగింది. మృతునికి ఇద్దరు కుమారులు. లక్ష్మన్ మరణ వార్త తో సింగారావు పేట లో విషాద ఛాయలు నెలకొన్నాయి. సంఘటన స్థలానికి పోలీస్ లు చేరుకొని ప్రమాదానికి గల కారణాలను సేకరిస్తున్నారు.



# హైదరాబాద్‌లో పెట్రోల్ బంకుల మూసివేత..

## కిలో మీటర్ మేర క్యూ కట్టిన వాహనాలు

పెట్రోల్ బంకులు మూసేస్తున్నారని పుకార్లతో భారీగా హైదరాబాదులో క్యూ కట్టిన వాహనదారులు. నగరంలో ఎక్కడ చూసినా నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. కొన్ని చోట్ల కిలోమీటర్ మేర వాహనదాలు కూ కట్టాయి. ఒక్కసారిగా భారీగా రద్దీ ఏర్పడటంతో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు సర్ది చెబుతున్నారు. అన్ని పెట్రోల్ బంకుల వద్ద ఇదే పరిస్థితి నెలకొంది.హైదరాబాద్‌లో పెట్రోల్ బంకుల మూసివేత.. కిలో మీటర్ మేర క్యూ కట్టిన వాహనాలుగత రెండు రోజులుగా నగరంలోని వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన కూడళ్లలో ఉన్న అనేక పెట్రోల్ బంకుల వద్ద "నో స్టాక్" బోర్డులు కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. ఎండలు మండుతున్న సమయంలో ఇంధనం లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండగా, అందుబాటులో ఉన్న కొద్ది బంకుల వద్ద భారీ క్యూలు కనిపిస్తున్నాయి. సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న పుకార్లు పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేస్తున్నాయి. నిన్న రాత్రి నుంచి పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు భారీ స్థాయిలో క్యూకట్టారు.అసలు కారణం ఇదే..ప్రస్తుతం యుద్ధం కారణంగా పెట్రోల్ విషయంలో పుకార్లు షికారు చేస్తున్నాయి. సాధారణంగా ఇంధన కొరత అంటే నిల్వలు తక్కువయ్యాయని భావిస్తారు. అయితే ప్రస్తుతం పరిస్థితి అలాంటిది కాదని తెలుస్తోంది. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు తీసుకొచ్చిన కొత్త ఆర్థిక నిబంధనలే ఈ కృత్రిమ కొరతకు కారణంగా మారాయి.ఇది కూడా చదవండి: +శీశ్రీస ్రాతీఅషెవ ఙశీఃఖఎ: కుప్పకూలుతున్న బంగారం, వెండి ధరలు.. హైదరాబాద్‌లో తులం ఎంతంటే..పుకార్లను నమ్మి..పెట్రోల్ బంకులు మూసేస్తున్నారని పుకార్లతో భారీగా హైదరాబాదులో క్యూ కట్టిన వాహనదారులు. ఒక్కసారిగా భారీగా రద్దీ ఏర్పడటంతో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు సర్ది చెబుతున్నారు. అన్ని పెట్రోల్ బంకుల వద్ద ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో పెట్రోల్ బంకు యజమాన్యాలు కృత్రిమ కొరత సృష్టిస్తూ సొమ్ము చేసుకుటున్నాయి.ఇప్పటికే పెట్రోల్ డీజిల్ ఎల్పిజి తగినంత రాష్ట్రంలో ఉందని అధికారులు చెబుతున్నప్పటికీ.. వాహనదారులు ఏ మాత్రం పట్టించుకోకుండా ఆందోళనకు గురవుతున్నారు. సోషల్ మీడియాలో ప్రకటనలు, పుకార్లతో నమ్మి భారీగా పెట్రోల్ బంకల వద్ద వాహనదారులు పడిగాపులు కాస్తున్నారు. కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసుల హెచ్చరికలు జారీ చేశారు.